సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం 28 జనవరి 2026


# అడ్డగోలుగా.. అక్రమ వెంచర్లు..!



అవినీతి అధికారుల అండదండల
అనుమతులు లేకుండానే
మట్టి తోలి చదును చేసిన వైనం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్** చిట్టమూరు మండలంలో అక్రమ అడ్డగోలు వెంచర్లు రాత్రికి రాత్రే వెలుస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు.ఎటువంటి అనుమతులు లేకుండానే చిట్టమూరు మండలం తాడిమడు క్రాస్ రోడ్డు వద్ద మట్టితోలి చదును చేసి లేఔట్లను సిద్ధం చేశారు.పంట కాలువలు ధ్వంసం చేసి, ఆర్ అండ్ బి మార్జిన్ లను సైతం ఆక్రమించుకుని వెంచర్ను సిద్ధం చేశారు. వెంచర్ కు ఒకవైపు ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు కుచించుకుపోయి, భవిష్యత్తులో రైతుల పంటలకు సాగు నీరు అందడం ప్రశ్నార్థకంగా మారనుంది. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దుగరాజపట్నం పోర్టు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం, కేంద్రం బృందం పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుందన్న వార్తల నేపథ్యంలో ఇక్కడ భూములకు రెక్కలు వచ్చాయి. దీంతో జానెడు జాగా ఉన్నవారు సైతం ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాలపై కన్నేసి అప్పనంగా ఆక్రమించుకొని ఎటువంటి అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేసి సొమ్ము చేసుకునేందుకు పనులను ముమ్మరం చేసారు. అధికార పార్టీ,అవినీతి అధికారుల అండదండలు ఉండటంతో పనులు మరింత జోరందుకున్నాయని ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# త్వరలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు




- ఆర్ డి ఓ, తాసిల్దారులు క్షేత్ర స్థాయిలో సందర్శన చేయాలి
- మ్యుటేషన్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ, ఫేజ్ 3,4 రీసర్వే ప్రక్రియ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరము నందు పట్టాదారు పుస్తకములు, రీసర్వే పి జి ఆర్ ఎస్, మ్యుటేషన్ తదితర అంశాలు పై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డి ఆర్‌ఓ నరసింహులుల తో కలిసి వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసిల్దారులు, సర్వే అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ... రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తక ముల పంపిణీ, ఫేజ్ 3,4 రీసర్వే ప్రక్రియ పనులు పూర్తి చేయాలనీ తెలిపారు... జిల్లాలో జరుగుతున్నటువంటి రీ సర్వే ఫేజ్ 3, 4 సంబంధించి పనులను ప్రాధాన్యతగా తీసుకొని తప్పులు లేని రీ సర్వే చేయాలని తెలిపారు. ఈకెవైసీ, డిజిటల్ సైన్, మ్యుటేషన్, రీసర్వే వంటి కారణాల వలన పాసు పుస్తకల పంపిణీ పక్రియ ఆలస్యం జరుగుతుందని పనులు పూర్తి చేయాలన్నారు. క్రమశీ తప్పకుండా రెవెన్యూ క్లినిక్ లు జిల్లాలో అన్ని మండలాలలో జరిగేలా ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి భూ సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ సంబంధించిన అర్జీలు బియాశీడ్ ఎస్ఎల్ కు వెళ్లకుండా సంబంధిత అధికారులు సీరియస్ గా దృష్టి పెట్టాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల విషయంలో సంబంధిత అధికారులు అర్జీదారులకు పర్సనల్ కు కాల్ చేసి సమస్యల ను పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్ కు సంబంధించిన పెండింగ్ దరఖా స్తులను అలసత్యం లేకుండా సకాలంలో , వేగవంతంగా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆర్డీవోలు, ఎమ్మార్వోలు క్షేత్రస్థాయి పరిశీలన ఉండేలా సందర్శించాలని తెలిపారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ పెండింగ్ పనులను ప్రోగ్రెస్ లోకి తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్స్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.




2లో

# రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

శ్రీ సిటీ కి సంబంధించిన పెండింగ్ పనులు, ఎల్ జి కంపెనీ ఫేజ్ 1, 2 పనులు, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్, నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

# సమిష్టి కృషితో రథసప్తమి వేడుకలు విజయవంతం

వాహన సేవలను వీక్షించిన దాదాపు 3.45లక్షల మందికి పైగా భక్తులు
టీటీడీ సదుపాయాలపై భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు.
టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ వివరాలు 5లో

రాష్ట్రంలో "జెన్-జి" ఉద్యమంలా నారాలోకేష్

# యువగళం..

గూడూరు తెదేపా నాయకులు

8లో



# రైతులు...తస్మాత్ జాగ్రత్త

## రసం పీల్చే పురుగులతో మామిడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** గత 4-5రోజులు నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కారణంగా మామిడి పూత రావలసిన, పూత వచ్చిన మామిడి పంటలో తీవ్ర ప్రభావం చూపిస్తుంది. రసం పీల్చు పురుగులు, శిలీంధ్రాలు ఆశించి నష్టం కలుగ జేసే అవకాశం వుందన్న నేపథ్యంలో మామిడి పంటలో ప్రస్తుతం తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధాకర్, డా.శ్రీనివాసులు రైతులకు నివారణ చర్యలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఇంకా పూతకురాని మామిడితోట్లలో పూత ఒకేసారి రావడానికి మల్టి-కె 10గ్రాంసూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తేనెమంచు పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు క్లోరిపైరిఫాస్ 50 ఇసి 1 మి.లీ ం వేపనూనె 3మి.లీ, డైథేన్--ఎం-45 ం బావిస్టిన్ (సాఫ్) 2గ్రాముల చొప్పున లీటరు నీటికీ కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మొగ్గ దశ నుండి పచ్చి పూత దశలోవున్న మామిడి తోటలలో తేనె మంచు పురుగు, నల్ల మచ్చ, బూడిద తెగుళ్ల నివారణకు అసిఫేట్ం బుప్రొఫెజిన్ 1.5 గ్రా ం హెక్సాకొనజోల్ 5% ఇసి 1మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అలాగే వచ్చిన పూత ఎక్కువగా పిందె కట్టడానికి సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వారు తెలియజేశారు.

## వీఆర్వో వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా పురస్కారం



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవం రోజున వీఆర్వో వెంకటేశ్వర్లుకి గౌరవం దక్కింది. చిట్టమూరు మండలం ఈశ్వరవాక వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూళ్లూరుపేట డివిజన్ కేంద్రంలో జరిగిన వేడుకల్లో సబ్ కలెక్టర్ కిరణ్మయి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, సేవాభావంతో అందరికీ అందుబాటులో సేవలందిస్తున్న కొడవలూరు వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా పురస్కారం లభించడంపై స్థానికులు పలువురు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ రామయ్య,వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐ,తహసిల్దారులను కలిసిన జనసేన నాయకులు



**చిట్టమూరు మేజర్‌న్యూస్** చిట్టమూరు ఎస్ఐ నాగరాజు, తహసిల్దార్ రామయ్యలను మంగళవారం జనసేన మండల నాయకులు ఉక్కు నారాయణ, జిలకర భార్గవ్ సాయి,వేణులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలు,పూలమాలతో సన్మానించి,సత్కరించారు.

## జేఈఓ టిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్ సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా వైద్యం జేఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఏ శరత్ నుటిటిడి బ్యాంకు ఎంప్లాయిస్ డైరెక్టర్లు, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మంగళవారం జేఈఓను ఆయన కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఎంప్లాయిస్ క్యాలెండర్ ను అందజేశారు. జేఈవోను సన్మానించిన వారిలో టిటిడి ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, వైస్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, కోశాధికారి గుంటూరు రేఖ, సలహాదారులు అశోక్ కుమార్, విశ్వనాథం, డిప్యూటీ సెక్రటరీ ఈశ్వర్ నాయక్, తేజేశ్వర్ రెడ్డి, యోగేష్ ఉన్నారు.

# రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ సిటీ కి సంబంధించిన పెండింగ్ పనులు, ఎల్ జి కంపెనీ ఫేజ్ 1, 2 పనులు, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్, నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , నేషనల్ హైవే పి డి లు తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీకి సంబంధించిన జాతీయ రహదారి అనుసంధానం అప్రోచ్ వంతెన కు సంబంధించిన ఆక్రమణ నిర్మాణాలు తొలగించాలని తెలిపారు. ఎల్ జి కంపెనీ ఫేజ్ 1,2 సంబంధించిన భూ సేకరణ, నీటి వనరులు పనులు వేగవంతం చేయాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులలో భాగంగా తిరుపతి కడప జాతీయ రహదారుల పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపులైన్ పనులు త్వరితగతన పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ సంబంధించిన దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, బైపాస్ లైన్ పనులు, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు, తిరుపతి కాట్పాడి, అరక్కోణం రేణిగుంట పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీసిటీ జనరల్ మేనేజర్ భగవాన్, డెప్యూటీ తాసిల్దార్ లు, సెక్షన్ సూపర్నెంటులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్** రోటరీక్లబ్ ఆద్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్ వినియోగంపై అవగామన కల్పించారు. మంగళవారం జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు రొటేరియన్ కె శ్రీనివాసరావు దతృత్వంతో సానిటరీ ఫ్యాడ్స్ మరియు పదవ తరగతి విద్యార్థినీలకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని, విద్యార్థులు అపరిశుభ్రంగా ఉంటే చదువుకునేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుందని, పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా వారు చదువులో మరింత ముందుకు పోవడం జరుగుతుందని, విద్యార్థులు అందరూ చక్కగా చదివి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ట్రైనీ వాసు గౌడ్, ఎన్ కృష్ణమరాజు, సిద్ధారెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, ఎం హరినాద్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, గిరిబాబు, హరినాద్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు మాధవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## అదానీచే తమ్మినపట్నంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్** కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో, అదానీ ఫౌండేషన్? సహకారంతో తమ్మినాపట్నం గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటి చెత్తను వేరు చేసి సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. డ్రై వేస్ట్ (ఎండు చెత్త) మరియు వెట్ వేస్ట్ (తడి చెత్త) వేర్వేరుగా సేకరించేందుకు గ్రామానికి అవసరమైన డస్ట్ బిన్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మినపట్నం గ్రామ సర్పంచ్ శ్రీ నెల్లిపూడి సుబ్రహ్మణ్యం గ్రామ కాపులు మరియు స్థానిక ప్రతినిధులు, రాజేష్ రంజన్ సార్ (అదాని ఫౌండేషన్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్) షాహుల్ హమీద్ (వ్యవసాయ అధికారి)కెఎఫ్‌సిఎల్ నుంచి వెంకటేశ్వర్లు సిఇఓ షేక్ షఫీ ట్రెజరర్, సాయినాథ్ (ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా యువజన మార్పిడి కార్యక్రమంలో తీర్థం యువ భారత అసోసియేషన్



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జిల్లా యువ జన మార్పిడి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామానికి చెందిన యువ భారత అసోసియేషన్ ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. యువత మధ్య సాంస్కృతిక మార్పిడి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, జాతీయ సమైక్యతను బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యువతకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత పాత్రపై అవగాహన కల్పించబడింది. వివిధ జిల్లాల నుండి వచ్చిన యువత తమ అనుభవాలను పంచుకుంటూ, పరస్పర సహకార భావాన్ని పెంపొందించారు. తీర్థం యువ భారత అసోసియేషన్ తరఫున పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తి, నాయకత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా యువత కోసం ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు.

# బ్యాంకు ఉద్యోగులకు వారానికి 5 రోజుల పని దినాలు కల్పించాలి





**తిరుపతి, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులలో పనిచేసే ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని దినాలు కల్పించడంతోపాటు బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని తిరుపతిలో అన్ని జాతీయ బ్యాంకు శాఖల ఉద్యోగులు సమ్మె చేశారు. జాతీయ బ్యాంకు యూనియన్ల పిలుపుమేరకు మంగళవారం తిరుపతి జిల్లా అంతట బ్యాంకు ఉద్యోగులు విధులకు వెళ్లకుండా సమ్మె చేశారు. తిరుపతి నగరం లో పాత మున్సిపల్ కార్యాలయంకు ఎదురుగా ఉన్న బ్యాంకు వద్ద అన్ని బ్యాంకులకు చెందిన ఉద్యోగులు సమ్మె చేశారు. యు ఎఫ్ బి యు, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ ప్రతినిధులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జే. ధన్వంత్ కుమార్, ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ వి వి ప్రసాద్, ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ కే గిరిధర్, ఎస్బిఐ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు సి ఆర్ ఎస్ గోపీనాథ్ లు మాట్లాడుతూ వ్యాప్తంగా ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడానికి తమ యూనియన్లు వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వెంటనే స్వస్తిఫలకాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తాము ఆందోళనలను నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మె లో కామ్రేడ్ జి గోపీనాథ్ సిఆర్ఎస్ ఏఐఓబిసి, యూబీఐ యూనియన్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి స్టేట్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శేషసాయి, సత్య, టిబి ఈ సి సి ఉద్యోగులు జనార్ధన్ సుమలత, భాస్కర్, నందగోపాల్ కేశవరెడ్డి, నిర్మల మహేష్, భాస్కర్, పవన్ వెంకటలక్ష్మి ఆయా బ్యాంకు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిపిఎం, సిపిఐ సంఘీభావం తెలిపారు.

# సిఫారసు చేసిన మోతాదులోనే యూరియా వాడాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్** సిఫారసు చేసిన మోతాదు మేరకు రైతులు యూరియా పంటలకు వాడాలని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత కోరారు. 2025-26 సీజన్ కి పెద్దపంజాణి మండలంలో వరి, కూరగాయ లు, గడ్డి పంటలు ప్రధానంగా రైతులు సాగు చేస్తున్నారని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. పంటలకు సరిపడే యురియును రైతు సేవా కేంద్రాలద్వార రైతులకు నవంబర్ 2025నుండి డిసెంబర్ 2025 వరకు 180 మెట్రిక్ టన్నులు (4000 బస్తాలు) జనవరి-2026లో 15 మెట్రిక్ టన్నులు (3355 బస్తాలు) రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందజేయడం జరిగి నదని పేర్కొన్నారు. ప్రస్తుతం వరి మరియు మిగిలిన పంటలకు అవసరమయ్యే యూరియను రైతు సేవా కేంద్రాల లో అందబాటులో ఉంచడం జరుగుతందన్నారు. బట్టందాడ్డి, ముత్తుకూరు, చామనేరు, రాజుపల్లి, శంకర్రాయపేట నందు 71.1 మెట్రిక్ టన్నులు (1580 బస్తాలు) రైతులకు అందుబాటలో ఉన్నాయన్నారు. మిగిలిన రైతు సేవా కేంద్రాలకు కూడా యూరియా అవసరాన్ని బట్టి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. యూరియా కోసం కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలియజేశారు. వంటలకు వేయవలసిన మోతాదులో కన్నా అధికంగా యూరియా వాడితే పంటలకు చీడపీడలు ఎక్కువగా సోకి పంట దెబ్బతింటుందన్నారు. భూములు భూసారాన్ని కోల్పోతాయన్నారు. కావున రైతులందరూ సిఫారసు చేసిన మొతాదు లోనే యూరియా వేయాలన్నారు.



## బైరెడ్డిపల్లి ఆసుపత్రి ని తనిఖీ చేసిన వైద్యాధికారి డాక్టర్ సుధారాణి

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి టి సుధారాణి బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. టాటా సంజీవిని,డిజిటల్ సర్వ్ సెంటర్ అమలు చేయుట గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్,అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్, కాన్పుల గది, ల్యాబ్ పరిసర ములు తనిఖీ చేయడం జరిగినది. మాత శిశు సంరక్షణ సేవలు, రికార్డులు రిపోర్టులు,గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, బైరెడ్డిపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ చందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వినియోగదారులకు తమ హక్కులపై అవగాహన అవసరం ఉందని, వారు ఉన్న ప్రతి వస్తువుపై కొన్ని హక్కులు ఉంటాయని సిసిఐ చైర్మన్ డాక్టర్ అనంత్ శర్మ, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సెల్వరాజ న్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వినియోగదాల అవగాహన భారత్ యాత్రలో భాగంగా మంగళవారం వినియోగదారుల హక్కులు బాధ్యతలు రక్షణ వ్యవస్థలపై పద్మావతి మహిళా వర్సిటీలో వినియోగదాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరుకాగా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు, ఏపీ ప్రెసిడెంట్ ఏ గోవిందరావు, జిల్లా వినియోగదారుల మండల అధ్యక్షులు పి రాజారెడ్డి, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ అనురూప్, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ స్వామి, వివేక్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్లు మద్దిలేటి జగదీష్ హాజరై వినియోగదారులు సంరక్షణ హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. అలాగే బీటెక్ విద్యార్థులకు సమాజానికి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ యువ వినియోగదారులకు పరిరక్షణ చట్టం 1986 తర్వాత 2019లో సవరించిన వినియోగదారుల పరిరక్షణ చట్టం ప్రకారం వారి హక్కులు సురక్షితమైన అవగాహనతో కూడిన కొనుగోలు విధానం డిజిటల్ వినియోగదారులు భద్రత ఫిర్యాదు పరిష్కార విధానాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఎన్?ఎస్?ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి.లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ అధికారులు డాక్టర్ వి జ్యోత్స్న, కల్పన, ఎం పల్లవి, ఆర్ దివ్య వినియోగదారుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా భారత్ యాత్ర సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న కౌన్సిల్ సమావేశం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఈనెల 31వ తేదీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందని సమావేశానికి అందరు కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు హాజరుకావాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడి హెల్పర్స్‌కు అవగాహన కార్యక్రమం




**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి హెల్పర్లకు టార్గెట్ ఫుడ్ పోర్టిఫికేషన్ పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పులిరాం సింగ్ పాల్గొని నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఫైడ్ రైస్, పార్టి ఫైడ్, అయోడైజడ్, పార్టి మిల్క్ వాడకంపై అవగాహన కల్పించబడింది. శరీరం పెరుగుదలకువిటమిన్ బి 12 ఆడి వ్యవస్థ అభివృద్ధికి ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ సపోర్టుతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ జె రామకృష్ణ బి అమరావతి అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మనీలా రేవతి అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషన్ డే



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని జడ్పీ అధికార గృహం నందు మంగళవారం ఏపీ ఎస్ పి డి సి ఎల్ డి ఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కరెంట్ సిబ్బంది థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ జనవరి 27వ తేదీన థామస్ ఆల్వా ఎడిషన్ బల్బును కనుగుని మనకు వెలుతురును ప్రసాదించిన రోజు అని ఆయన్ను కొనియాడారు.

## రాజ్యసమలాదేవికి కేరవిమోచన సేవ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాయల చెరువు సమీపంలోని శ్రీ శక్తి పీఠంలోవెలసియున్ రాజ్యసముల దేవికి రాజ్యసమలాదేవికి మాతాజీ రమ్యానందభారతి మంగళవారం కీర విమోచన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం లఘు శ్యామల హోమం సువాసిని పూ దర్బారు సేవ నిర్వహించారు.

## ఎల్లసిరిలో సామాజిక తనిఖీ గ్రామసభ




**చిట్టమూరు, మేజర్‌న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం మండలం లోని ఎల్లసిరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామయ్య ఆచారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు 45 లక్షల రూపాయలతో చేపట్టిన 19 పనులకు సంబంధించి తనిఖీలు నిర్వహించిన అధికారులు కూలీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధీహామీ పనులను 100 నుండి 125 రోజులు పెంచి 300 రూపాయలకు పైగా వేతనం ఇవ్వడాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని చెంచురామయ్య ఆచారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ బాబు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెన్స్ గవర్నమెంట్ ప్లీడర్‌గా వనం ప్రసాద్ నియామకం



**గూడూరు మేజర్‌న్యూస్** సీనియర్, జూనియర్ సివిల్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు(ఏజీపీ)గా వనం ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. గూడూరు మండలం పాలిచెర్ల గ్రామానికి చెందిన వనం ప్రసాద్ ను ప్రభుత్వం నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గూడూరు బార్ అసోసియేషన్ కు చెందిన పలువురు న్యాయవాదులు వనం ప్రసాద్ ను అభినందనలు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు కనువిందు చేస్తున్న

# ముగ్గులు, గోడపైన రంగులు







శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానం ఫిబ్రవరి 10 వతేది నుండి 23 వతేది వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిధిలో ఉన్న గాలి గోపురాలు, మండపాలు, అదితి గృహాలు, దేవస్థానం లోపల ప్రకారం మొత్తం పెయింటింగ్ ముగ్గులు వేస్తున్నారు. ఈ ముగ్గులు భక్తులను కను విందులు చేస్తున్నాయి. రథోత్సవం సందర్భంగా భక్తులను కనువిందు చేయడా నికి తేర్లుకు పెయింటింగ్ ప్రారంభించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం దేవస్థానం పరిధిలో ఉన్న రోడ్లు డివైడర్లలకు పెయింటింగులు పనులు ప్రారంభించారు.

**– శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్**

# తిరుమలలో శ్రీమధ్వ విజయం పారాయణం



**తిరుమల, మేజర్ న్యూస్:** మధ్వ నవమిని పురస్కరించుకుని టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తిరుమలలోని ఆస్థాన మండపంలో 140 మంది పండితులు మధ్వ విజయం పారాయణం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి రాఘవేంద్ర స్వామి మఠం మఠాధిపతి సువిద్యేంద్ర తీర్థ స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు.



స్వామీజీ మాట్లాడుతూ మధ్వాచార్యులు బోధించిన ద్వైత సిద్ధాంతం ద్వారా భక్తే మోక్షానికి మార్గమని చాటి చెప్పారన్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు పర్యవేక్షించారు.

## శివగిరి బాలసుబ్రమణ్యా స్వామి దేవస్థానానికి నూతనంగా సిసి రోడ్డుకు భూమి పూజ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలంలోని గోనుగురు గ్రామపంచాయతీ పరిధిలో శివగిరి బాలసుబ్రమణ్య స్వామి దేవస్థానానికి నూతనంగా సిసి రోడ్డుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ లు భూమి పూజచేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మండల పరిధిలోని గోనుగురు గ్రామపంచాయతీ పరిధిలో వెలిసిన శివగిరి



బాలసుబ్రమణ్య స్వామి దేవస్థానానికి నూతనంగా సిసి రోడ్డు కు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలతో కలిసి వారు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నడిమూరు సర్పంచ్ జెకె సంతోష్, క్లస్టర్ ఇంచార్జ్ వేడి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ కోసం కట్టుబడిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం

**– మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి**

పెనుమూరు మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం కుల మత వర్గ విభేదాలు లేకుండా ఒకరి అభివృద్ధి కోసం పాటుపడిన ప్రభుత్వం ఒక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెనుమూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పెనుమూరు బస్టాండ్ కూడాలి సమీపంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల దుకాణాల తొలగింపు పై ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెనుమూరు బస్టాండ్ కూడా 70 సంవత్సరాలుగా అభివృద్ధి కాకుండా ఉండగా వాటిని అభివృద్ధిపరిచేందుకు మాజీ ఎంపీ జ్ఞానేందర్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి సహకారంతో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి ఆలస్యం మావల్లే జరిగిందని తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేయలేకపోయామన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంప్లెక్స్ గదుల నిర్మాణ వేలంపాటలో గతంలో బస్టాండ్ లో ఉన్న వ్యాపారస్తులకు వైయస్సార్ సానుభూతిపరులను వేలం పాట కూడా పాడని ఇవ్వకుండా అడ్డుకోవడం జరిగింది. దీనికి వేలంపాటపై న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వారిని వైయస్సార్ సానుభూతిపరులైన వారిపై కక్షగట్టి నలుగురు దుకాణాలు మాత్రం తొలగించి ఇలా వారిని రోడ్డుపై తీసుకోరాటం చాలా దారుణం అన్నారు. దుకాణాలను పోగొట్టుకున్న వారిని తిరిగి ఆ స్థానంలో దుకాణాలు కల్పించాలని వారికి తగు న్యాయం చేయకూర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం వైయస్సార్ ప్రభుత్వం సహకరిస్తున్న కానీ అడ్డుకోదని అయితే ఎన్నో ఏండ్లుగా రోడ్డుపై దుకాణం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న వారిని వారిపై కక్ష సాధింపు చర్యలతో ప్రభుత్వ నాయకులు దుకాణాలు తొలగించి వారికి అన్యాయం చేశారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గోవింద్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మధుసూదన్ రెడ్డి, సింహారెడ్డి, త్యాగరాజులు, సరస్వతమ్మ, రూపేష్, మాజీ సైనికుడు ముని, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 29న తెలుగుగంగ నీటి సరఫరాలో అంతరాయం

## –కమిషనర్ ఎన్. మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ నిర్వహణ వలన 29 వ తేదీ గురువారం నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా లో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళం ఫిల్టర్ హౌస్ లీలా మహల్ పంపింగ్ స్టేషన్ వరకు ఉన్న 800 యమ్. యమ్. డయా గ్రావిటి పైప్ లైన్ సి. పి. ఆర్ అపార్ట్మెంట్ వద్ద లీకేజీ అయ్యి త్రాగునీరు వృధా అవుతున్నది. ఈ పైప్ లైన్ మార్చడం, మరమ్మతులు చేపట్టనున్నందున ఈ నెల 29 వ తేదీ గురువారం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కావున ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్. మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.





## మొక్కవోని ఆత్మవిశ్వాసం... కుటుంబ సభ్యులతో నిండు గర్భిణి పరీక్షకు హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుపతి పద్మావతి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల పరీక్షా కేంద్రంలో అగ్రికల్చరల్ ఆఫీసర్ పోస్టుల కోసం ఏపీపీఎస్సీ నిర్వహించిన జనరల్ స్టడీస్ పరీక్షలో మంగళవారం అరుదైన సంఘటన చోటు చేసుకుంది. తిరుపతి భవాని నగర్ కు చెందిన ఆర్ షర్మిల అనే అభ్యర్థి తొమ్మిది నెలల నిండు గర్భంతో పరీక్షలకు హాజరైంది. డాక్టర్లు ఆమెకు మంగళవారం, బుధవారం డెలివరీ తేదీని ఇచ్చారు. కానీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో కుటుంబసభ్యుల సహకారంతో పరీక్షకు హాజరైయ్యారు. ఏపీపీఎస్సీ పరీక్షల పర్యవేక్షణా అధికారులతో పాటు కుటుంబ సభ్యులు సైతం ఆమెకు ఇబ్బంది తలెత్తితే వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉన్నారు. పరీక్ష ఉదయం 9గంటలకు ప్రారంభమైనప్పటి నుంచి మూడు గంటల పాటు పరీక్షా కేంద్రం బయట కుటుంబ సభ్యులు, పరీక్ష నిర్వహణ అధికారులు కాస్త టెన్షన్తో కనిపించడం విశేషం.



## యూపీఎస్సీ ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించిన అడిషనల్ డిఎంహెచ్ఓ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ కాకా తోపు యూపీఎస్సీ పాతపేట జిల్లా అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ,డాక్టర్ వెంకటప్రసాద్ తనిఖీ చేయడం జరిగినది. ఇందులో భాగంగా ఫిబ్రవరి నెలలు ప్రారంభించు ఈ సంజీవిని కార్యక్రమానికి ఉండవలసిన లాజిస్టిక్స్,ట్రెండ్ సిబ్బంది వారి యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. దానికి సంబంధించిన ఇంటర్నెట్ సౌకర్యము ల్యాప్టాప్స్ కంప్యూటర్ పరికరములు పనిచేయు తీరును పరిశీలించి సంతృప్తి తెలియజేశారు. ఇందులో ప్రతి యూపీఎస్సీకి ఒక ఎం ఎల్ హెచ్ పి కేటాయించడం జరిగిందని వారు ఈ సంజీవిని ఓపిని నమోదు చేసి అక్కడి నుంచి దసలవారీగా పరీక్షలు చేసి ఆ కరుణ డాక్టర్ లాగిన్ లో వారికి చికిత్స అందజేయడం జరుగుతుందని ఇందులో రిపోర్టులన్నీ పారదర్శకంగా ఉండునని వారు వేరే ఎక్కడైనను రిఫరల్ హాస్పటల్ కి వెళ్ళినప్పుడు వారి యొక్క ఏ బి హెచ్ ఎ నందు వారి వివరములు అన్ని ఉంటాయి. అందులో వారికి ప్రాపర్ ట్రీట్మెంట్ జరుగుటకు అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది నిరూపమా, భారతి, ప్రభాకర్, చాంబర్లీన్, దీప, తదితరులు పాల్గొన్నారు.



# సమష్టి కృషితో రథ సప్తమి వేడుకలు విజయవంతం



- వాహన సేవలను వీక్షించిన దాదాపు 3.45లక్షల మందికి పైగా భక్తులు
- గ్యాలరీల్లోని భక్తులకు విరివిగా అన్న ప్రసాదాలు, పానీయాలు పంపిణీ
- ఏపీఎస్ఆర్టీసీ అద్భుతమైన సేవలు
- టీటీడీ సదుపాయాలపై భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు
- టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ బోర్డు సూచనలతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే ఈ ఏడాది జనవరి 25వ తేదిన రథ సప్తమి వేడుకలను కూడా టీటీడీ, జిల్లా, పోలీసు యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకుల సమిష్టి కృషితో అంగరంగవైభవంగా నిర్వహించామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలియజేశారు. రథ సప్తమి వేడుకలు విజయవంతమవ్వడంతో మంగళవారం మధ్యాహ్నం ఆయన అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులు తిరుమలకు వస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రథ సప్తమి రోజున నిర్విరామంగా కష్టపడిన అర్చక స్వాములు, వాహన బేరర్లు, శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ రథ సప్తమి సందర్భంగా భక్తుల నుండి వాట్సాప్, ఐవీఆర్ఎస్, శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయాలు సేకరించడం జరిగిందని, భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఉత్తరమాడ వీధిలో ఒక భక్తుడు కూడా సదుపాయాలు బాగాలేవని చెప్పకపోవడం టీటీడీ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. పలువురు భక్తులు గ్యాలరీల్లో అదనపు మరుగుదొడ్లు, స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారని అందుకు తగిన విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. గతంలో ఎన్నడూలేనివిధంగా ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.45 లక్షల మంది భక్తులు మాడ వీధుల్లో వాహన సేవలు వీక్షణ. అన్ని విభాగాల సమన్వయంతో రద్దీ నిర్వహణ, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో సఫలీకృతం.

**అన్నప్రసాదాలు**

రథ సప్తమి రోజున గ్యాలరీల్లోని భక్తులందరికీ ఉదయం నుండి రాత్రి వరకు విరివిగా అన్న ప్రసాదాలు, పానీయాలు పంపిణీ. సొజ్జ రవ్వ ఉప్మా, గోధుమ రవ్వ ఉప్మా, సాంబార్ రైస్, టమోటా రైస్, పులిహోర, చక్కెర పొంగలి, వేడి బాదం పాలు, కాఫీ, పాలు, మజ్జిగ, సుండలు, బిస్కెట్లను భక్తులకు పంపిణీ. 9.42 లక్షల మందికి అన్న ప్రసాదాలు, 6.30 లక్షల మందికి పానీయాలు, 2.90 లక్షల మందికి పాలు, 2.15 లక్షల మందికి వాటర్ బాటిళ్లు పంపిణీ. వివిధ విభాగాలతో పాటు మాడ వీధులలో భక్తులకు అన్నప్రసాదాలు, పానీయాలు పంపిణీ చేసేందుకు దాదాపు 220 మంది శ్రీవారి సేవకుల సేవలు వినియోగం.

**- విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ**

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా, పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుని 1800 మంది పోలీసులు, 1414 మంది విజిలెన్స్ సిబ్బంది, 150 మంది ట్రాఫిక్ సిబ్బంది సేవలు వినియోగం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి, వారి సిబ్బందికి ధన్యవాదాలు.

**- రవాణా**

భక్తులను తిరుమలకు చేరవేయడంలో ఏపీఎస్ ఆర్టీసీ అద్భుతమైన సేవలు. తిరుపతి నుండి తిరుమలకు 1932 ట్రిప్పుల ద్వారా 60425 మంది భక్తులు ప్రయాణించగా, తిరుమల నుండి తిరుపతికి 1942 ట్రిప్పుల ద్వారా 82,241 మంది భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుపతికి చేరవేత.

**- లగేజీ కేంద్రాల నిర్వహణ**

గతంలో ఎన్నడూలేని విధంగా 3.56 లక్షల గ్యాడ్జెట్స్, బ్యాగులు లగేజీ కేంద్రాల్లో డిపాజిట్. ఇది గత ఏడాది కంటే 73 శాతం అధికం.

**- పబ్లిక్ అడ్రెస్ సిస్టం**

పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా భక్తులకు అవసరమై సమాచారాన్ని ఎప్పటికప్పుడు వివిధ భాషల్లో అందజేత.

**- విద్యుత్, పుష్పాలంకరణ**

రథ సప్తమి సందర్భంగా తిరుమలలో చేసిన విద్యుత్, పుష్పాలంకరణలు అద్భుతంగా ఉన్నాయని భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు.

**-సాంస్కృతిక కార్యక్రమాలు**

శ్రీవారి వాహనసేవల ఎదుట భక్తులను ఆకట్టుకునేలా 1000 కళాకారులు ప్రదర్శనలు.

**- పారిశుద్ధ్య సేవలు**

భక్తుల సౌకర్యార్థం మాడ వీధుల్లో మెరుగైన పారిశుద్ధ్య సేవలు. గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుద్ధ్యం లోపం తలెత్తకుండా చర్యలు. ఇందుకుగాను అదనంగా 590 పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వినియోగం.

**- వైద్య సేవలు**

అత్యవసర వైద్య సహాయం అవసరమైన భక్తులకు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అంబులెన్సుల ద్వారా వైద్య సేవలు. రథ సప్తమి రోజున 23 వేల మంది భక్తులకు వైద్య సేవలు, 94 మందిని అంబులెన్సుల ద్వారా తిరుపతిలోని ఆస్పత్రులకు తరలింపు.

**- ఎస్వీబీసీ**

ఎస్వీబీసీ చానెల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు వాహన సేవలను వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం. రథ సప్తమి వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన టీటీడీ, జిల్లా, పోలీసు, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, విశేష ప్రచారం కల్పించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సచివాలయానికే గండి!

## పెయనపల్లిలో అర్ధరాత్రి దొంగల దాడి

## - రూ. లక్ష విలువైన పరికరాలు మాయం

**గుడిపాల మేజర్‌న్యూస్ :** గుడిపాల మండలం పెయనపల్లి గ్రామ సచివాలయం కార్యాలయం అర్ధరాత్రి దొంగల టార్గెట్‌గా మారింది. తాళాలు పగలగొట్టి లోనికి చొరబడిన గుర్తుతెలియని దుండగులు విలువైన కంప్యూటర్ పరికరాలను దొంగతనం చేసి పరారయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రతపై ఈ ఘటన తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ దొంగతనం జనవరి 26 సాయంత్రం 6 గంటల నుంచి జనవరి 27 ఉదయం 7 గంటల మధ్యలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఉదయం సచివాలయం తెరిచే సరికి తాళాలు పగిలి ఉండటంతో సిబ్బంది అవాక్కయ్యారు. లోనికి వెళ్లి చూడగా కార్యాలయంలో ఉన్న కీలక పరికరాలు మాయం అయినట్లు గుర్తించారు. దుండగులు ఒక Acer ల్యాప్‌టాప్‌తో పాటు Brother, Epson, HP కంపెనీలకు చెందిన మూడు ప్రింటర్లను దొంగతనం చేశారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. లక్షగా అంచనా వేయబడింది. ఈ ఘటనపై పెయనపల్లి పంచాయతీ సెక్రటరీ వై. మనోహర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్, పరిసర ప్రాంతాల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను త్వరలోనే గుర్తిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం సేవలందించే సచివాలయం భద్రతలేకుండా మారడం ఆందోళన కలిగిస్తోంది. “ప్రభుత్వ కార్యాలయానికే రక్షణ లేకపోతే ప్రజా ఆస్తుల పరిస్థితి ఏంటి?” అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దొంగలను వెంటనే పట్టుకొని, ప్రభుత్వ ఆస్తిని రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏనుగు దాడులను నియంత్రించండి- రైతులకు వేగంగా పరిహారం అందించండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**గుడిపాల. మేజర్‌న్యూస్:** మండలంలో పంట పొలాలపై ఏనుగు దాడులను నియంత్రించేందుకు గట్టి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అటవీశాఖ అధికారులకు స్పష్టం చేశారు. గుడిపాల గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల ఏనుగుల దాడుల్లో ధ్వంసమైన పంట పొలాలను ఎమ్మెల్యే, డీఎఫ్వో సుబ్బరాజ్ తో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ముత్తువాళ్లూరు గ్రామంలో ఏనుగులు ధ్వంసం చేసిన అరటి, కొబ్బరి, ఇతర పంటలను పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో మండలంలో ఏనుగుల దాడులు ఎక్కువయ్యాయని వీటిని నియంత్రించడానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ట్రాకర్స్ సాయంతో ఏనుగులను తమిళనాడులోని అటవీ ప్రాంతానికి తరిమెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు వేగంగా పరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

**చెత్త సేకరణ బండ్ల పంపిణీ:** గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అందించిన బండ్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. మంగళవారం సాయంత్రం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్లమడుగు, చిత్తపార, సి.బండపల్లె, 189 కొత్తపల్లె, 197రామాపురం, బసవాపల్లి గ్రామపంచాయతీలకు చెత్త సేకరణకు బండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

**ఓంశక్తి ఆలయంలో పూజలు:** గుడిపాల ఏఏడబ్ల్యు గ్రామంలో నిర్వహించిన ఓం శక్తి పూజల కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తుల మనోభీష్టం మేరకు జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓం శక్తి భక్తులకు ఉచితంగా బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఓం శక్తి భక్తులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాలాజీ నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్ నాయుడు, ధన సింగ్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు, సిబ్బంది సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలు కాలం నాటి శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో భవనం శిథిలావస్థకు చేరిన విషయాన్ని గమనించి, అక్కడి సమస్యలను స్వయంగా ఫోటోలు తీసి మంత్రికి వీడియో కాల్ ద్వారా వివరించడం జరిగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నాటికి భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక నిధులతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌కు సర్వ సిద్ధం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కు సర్వ సిద్ధం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ద్వారకనాథరెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500మంది క్రీడాకారులు తిరుపతికి చేరుకున్నారని, వారికి వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. పలు జిల్లాలలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి పోటీలలో పాల్గొనేందుకు విచ్చేసిన క్రీడాకారుల ధృవపత్రాలను అధికారులు క్షుణంగా పరిశీలించారని పేర్కొన్నారు.



## ప్రశాంతంగా ఒకేషనల్ ప్రాక్టికల్స్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన ప్రాక్టికల్స్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 9 కేంద్రాలల్లో జరిగిన ఫస్ట్‌ఇయర్ ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్స్ పరీక్షలకు 406 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 361మంది హాజరయ్యారని తెలియజేశారు. అలాగే ఇంటర్ సెంకడ్ ఇయర్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన ప్రాక్టికల్స్ పరీక్షకు 350మందికి గాను 326మంది హాజరయ్యారని తెలియజేశారు.

## ఐదు రోజుల పని దినాలు ఒప్పందాన్ని అమలు చేయాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** బ్యాంకు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా 5 రోజులు పని దినాలు ఒప్పందాన్ని అమలు చేయాలని బ్యాంకు యూనియన్ల పిలుపు మేరకు మంగళవారం దేశ వ్యాప్తంగా బ్యాంకు సిబ్బంది ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. కుప్పం పట్టణంలోని అన్ని ప్రభుత్వ, కొన్ని ప్రైవేట్ బ్యాంకులు మూతబడ్డాయి. ఎల్ఐసి, ఆర్‌బిఐ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా 5 రోజులు పని దినాలు కల్పిస్తామని ప్రభుత్వ హామీని నెరవేర్చకుండా కాలయాపన చేయడం గత పది సంవత్సరాలుగా జరుగుతోంది. 2023 లో ఒప్పుకున్న 5 రోజుల పనిదినాలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.చాలా కాలంగా పెండింగ్?లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు డిమాండ్ చేశారు.ఇక పైన అన్ని శనివారాలు కూడా సెలవు ప్రకటించాలి అని తమ నిరసన గళాన్ని ప్రభుత్వాన్ని గట్టిగా వినిపించారు. అన్ని బ్యాంకుల సిబ్బంది ఇవాళ కమతమూరు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచ్ ప్రాంగణంలో తమ నిరసన గళాన్ని శాంతియుతంగా వినిపించారు.ఈ కార్యక్రమంలో కుప్పం పట్టణంలోని బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## శివయ్య సేవలో వేణు స్వామి



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ప్రముఖ ఆస్ట్రాలజర్ వేణు స్వామి మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.వారికి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,మాజీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యులు బుల్లెట్ జయశ్యం రాయల్ దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్,సోహైల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా బ్యాంక్ సేవలు ప్రజలకు అందిస్తున్న బ్యాంక్ సిబ్బందికి వారంలో 5 రోజుల పనిదినాలను వెంటనే అమలు చేయాలని , దేశవ్యాప్తంగా ఉన్న 8 లక్షల మేరా భ్యాంక్ ఉద్యోగస్తులు సమ్మె బాట పట్టడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగానే మంగళవారం సూళ్లూరుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సూళ్లూరుపేట బ్రాంచ్) నందు సమ్మె నిర్వహించారు.. దీని ప్రభావంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలు నిలిచిపోయాయి. బ్యాంకులపై ఆధారపడే వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని భ్యాంక్ ఖాతాదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని కోరారు.



## ప్రభుత్వ భూమిని పేదలకు పంచండి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అనాధీనంగా ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని మండలంలోని ముమ్మారెడ్డి గుంట గ్రామానికి చెందిన దళితులు కోరుతున్నారు.వివరాల్లోకి వెళితే మండలంలోని ముమ్మారెడ్డి గుంట గ్రామ రెవిన్యూ లోని సర్వే నెంబర్ 1 లో ఉన్న 61.60 సెంట్ల అనాధీనంగా ప్రభుత్వ భూమిని ఇతర గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రభుత్వ భూమిలో పెదలైన మేము గతంలో కరువు పని చేసి పొలాలుగా తీర్చుకున్నామని నీటి సౌకర్యం లేక బీడు గా వదిలేసామన్నారు. ఈ క్రమంలో పుల్లూరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాత్రికి రాత్రే జేసీబీ ల ద్వారా పొలాలు ఏర్పాటు చేసుకుంటున్నారని మండిపడ్డారు.ఈ విషయమై పలు మార్లు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని బోరున విలపించారు.ఇప్పటికైన జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు నిరు పేదలకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# చరిత్రలో చెరగని ముద్ర యువగళం

### - లోకేష్ పాదయాత్ర నేటితో పూర్తయి మూడేళ్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రజా నాయకుడిగా ప్రజల కష్టాలు తెలుసుకుంటూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో చెరగని ముద్ర వేసుకుందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ అన్నారు. యువగళం పాదయాత్ర నేటికీ మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా తెలుగు యువత



టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్వీయూలో అన్నారావు భవనం వద్ద విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలన అంతానికి ఎక్కుపెట్టిన ప్రజాగళం నారా లోకేష్ పాదయాత్రన్నారు. రాష్ట్ర చరిత్రలో నారా లోకేష్ 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్రతో కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు నాంది పలికిందన్నారు. యువళం పాదయాత్రలో కదం తొక్కిన యువకులకు, వైసీపీ అరాచక పాలనను అంతం చేసి కూటమిని గెలిపించిన పాదయాత్ర కీలకమని, రాష్ట్రంలో విద్యార్థులకు, యువతకి పాదయాత్రతో భరోసా దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో విద్యా సంస్కరణలకు యువత ఉపాధి అవకాశాలకు పాదయాత్ర నాంది పలికారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు బి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రాంబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి బి అంజన్ సింగ్, టిఎన్ఎస్ఎఫ్ మహిళా కన్వీనర్ కుసుమ, రాఘవేంద్ర అశోక్ చౌదరి, రాజశేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విధుల్లో మద్యం తాగిన స్టీవార్డెన్ తొలగించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బీ మెస్‌లో స్టీవార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న నాదముని ప్రతి రోజు మద్యం సేవించి విధులకు హాజరువుతున్నారని న్యాయవిద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారాణికి విద్యార్థులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీ మెస్లో దాదాపు 500 మంది విద్యార్థుల వరకు ప్రతిరోజు భోజనం చేస్తుంటారని, అక్కడ పనిచేస్తున్న స్టీవార్డన్ మద్యం సేవించిన విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన న్యాయ విద్యార్థుల మీద దాడులకు దిగుతూ బెదిరింపులుకి గురి చేస్తున్నారని వాపోయారు. స్టీ వార్డెన్ నాదముని తక్షణమే తొల గించాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా విద్యా ర్థుల మీద నెపం వేస్తూ పబ్బంగడుపుతున్నారని మండిపడ్డారు. తక్షణ మే స్టీ వార్డెన్ నాదముని విధుల నుంచి తొలగించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు. లేనియడల విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వ ర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్సిటీ అధ్యక్షులు ప్రకాష్, యోగేశ్వర్, భాగ్యమనేశ్వం పాల్గొన్నారు.



## 10 నుండి ఆగస్త్రీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెక్కుంది పంచాయతీ సమీపంలో గల అగస్త్రీశ్వర స్వామి వారి ఆలయం నందు ఫిబ్రవరి 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు మాఘమాస బ్రహ్మోత్సవాలు జరుగుతాయని మంగళవారం ఆలయ అర్చకులు మంజునాథ్ తెలిపారు.

## పలమనేరు గురుకుల పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి ఇంటర్లో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రశాంతి తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 10వ తరగతిలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి సైతం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులు సంబంధిత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఫిబ్రవరి 19 అని అన్నారు.

## నిండలిలో పశువైద్య శిబిరం

**బాలాయపల్లి , మేజర్‌న్యూస్:** మండలం లోని నిండలి గ్రామం లో మంగళవారం పశు వైద్యాధికారి అశోక్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వులు వ్యాధులు బారిన పడకుండా తీసుక వాల్సిన జాగ్రత్త లు పాడి రైతులకు వివరించారు. అనంతరం మూగ జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జె వి ఓ కల్పన, ఎ హెచ్ ఎ పెంచల్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏపీ ఆదర్శ పాఠశాల 8వ వార్షికోత్సవం

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఏపీ ఆదర్శ పాఠశాల 8వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇందిరా, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకోవాలని చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇందిరా మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు పంపాలని ఈ విషయంలో అశ్రద్ధ వహించవలదని విద్యార్థుల ప్రతిరోజు పాఠశాలకు హాజరైతే తప్పకుండా వారిలో విద్యా ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు.ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ ఆల్కహాలు వంటి వాటికి దూరంగా ఉండాలని చదువు పైన మాత్రమే శ్రద్ధ చూపాలని మరియు ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమా ప్రిన్సిపాల్ ఎం రెడ్డి ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బండారుపల్లి హైస్కూల్ కు మైక్ సెట్ విరాళం



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలంలోని బండారుపల్లి గ్రామంలో ని జడ్పీ హైస్కూల్ లో వార్షికోత్సవం, ఫేర్వెల్ డే సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువ నేత భవిష్యత్ నేత యువ గళం స్ఫూర్తిదాత ప్రస్తుత మంత్రి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా లోకేష్ బాబు స్ఫూర్తితో ఉన్నత పాఠశాలలో 25 వేలు రూపాయలు విలువ చేసేటటువంటి మైక్ సెట్ ను గురువారెడ్డి సొంత నిధులతో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గురవా రెడ్డి మాట్లాడుతూ ఈరోజు కూటమి ప్రభుత్వం మెరుగైన విద్యని విద్యార్థులకు అందించాలని లక్ష్యముతో పనిచేస్తూ అదేవిధంగా అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సర కాలంలో మూడుసార్లు మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని తీసుకొచ్చి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రజా ప్రతినిధులను వాటిలో భాగస్వామ్యం చేసి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా మంత్రి నారా లోకేష్ హాజరై మమేకమై చర్చించి మెరుగైన విద్య కోసం ప్రణాళిక రూపకల్పన చేసినటువంటి జవాబుదారి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నారా లోకేష్ బాబు సారధ్యంలో ఉంది అన్నారు. మంచి ఆలోచనలతో విద్యార్థులు తీర్చేదిద్దాల లక్ష్యంతో పని చేస్తున్నటువంటి జవాబుదారీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు వేలు, మండల పిఎసిఎస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి, వైస్ చైర్మన్ శారద, పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిటిడి జెఈఓను కలిసిన వేదిక్ రిజిస్ట్రార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం విద్య వైద్యం జేఈవోగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శరత్ ను ఆయన కార్యాలయంలో వేద విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ పోకల భాస్కరుడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేదిక్ విశ్వవిద్యాలయంలో విద్యా విధానం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు అభివృద్ధి పనులు గురించి జేఈఈఓ కు వివరించారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందించి జేఈఓకి శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మకుంట ను పరిశీలించిన డిఈ సెల్వరాజ్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పినపల్లి గ్రామపంచాయతీలో గల తుమ్మకుంట చెరువును హంద్రీ నీవా సృజల స్రవంతి డిఈ సెల్వరాజ్ మంగళవారం పరిశీలించారు. తుమ్మకుంటకు కృష్ణా జలాలతో నింపి వ్యవసాయ పంటలకు నీరు అందించాలని ఇటీవల గ్రామస్తులు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ని కోరడంతో శాసనసభ్యుల ఆదేశాలతో తుమ్మ కుంట ను హంద్రీ నీవా సృజల స్రవంతి డి ఈ సెల్వరాజ్ పరిశీలించి త్వరలో కృష్ణా జలాలతో తూముకుంటను నిప్పుతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్ కుమార్, లక్ష్మీనారాయణ, ఇంజనీయరు రాజేష్, నాయకులు రామకృష్ణ, భానుప్రతాప్ రెడ్డి, అప్పనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలి-హెచ్ఎం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల వనరులను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. పదవ తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు హితబోధ చేశారు. హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మౌనిక, చంద్రికలకు పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. అనంతరం మండల విద్యాధికారి దామోదరం పాఠశాల పరిధిలో జరిగిన పరీక్షలలో మంచి ప్రదర్శన చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో డిఎల్డీఓ సమీక్ష



**చిట్టమూరు మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట డిఎల్డిఓ జాలిరెడ్డి మంగళవారం మండల పరిషత్ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. పంచాయతీల్లో చేపడుతున్న శానిటేషన్, పారిశుధ్యం, హౌస్ టాక్స్ తదితర అంశా లపై సమీక్ష నిర్వహించి, వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ ఉమామహేశ్వరరావు, మండల స్వర్ణ గ్రామం అధికారి జి వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లి ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్యాధికారిణి

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి టి సుధారాణి బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. టాటా సంజీవిని, డిజిటల్ సర్వ్ సెంటర్ అమలు చేయుట గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్, కాన్పుల గది, ల్యాబ్ పరిసరములు తనిఖీ చేయడం జరిగినది. మాత శిశు సంరక్షణ సేవలు, రికార్డులు రిపోర్టులు, గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, బైరెడ్డిపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ చందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండోమెంట్ ఈవోకు ఘన వీడ్కోలు



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు దేవాదాయ ధర్మదాయ శాఖ ఈవో కమలాకర్కు శివాలయ సిబ్బంది, దేవాలయ బోర్డు సభ్యులు ఘన వీడ్కోలు పలికారు. గ్రూప్ టెంపుల్స్ ఈవోగా ఉన్న కమలాకర్ గ్రేడ్ వన్ ఈవోగా పదోన్నతిపై సొంత జిల్లా కర్నూలుకు బదిలీ అయ్యారు. శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ బోర్డ్ సభ్యులు, శ్రీతిరుపతి గంగమ్మ దేవాలయం సభ్యులు సన్మానించి వీడ్కోలు పలికారు. గంగమ్మ గుడి ఛైర్మన్ శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సేవాభావమే స్కౌట్ అండ్ గైడ్ లక్ష్యం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, విలువలు సేవాభావమే స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యమని కమిషనర్ వంశీ రాజా అన్నారు. జీవకోనలోని విశ్వం హై స్కూల్లో ప్రవేశ స్థాయి నుంచి ద్వితీయ సోపాన్ వరకు నిర్వహిస్తున్న స్కౌట్స్ గైడ్స్ క్యాంప్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ క్యాంప్?కు 35 పాఠశాలల నుంచి 144 మంది స్కౌట్స్, 192 మంది గైడ్స్, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, మొత్తం 256 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్కౌట్ కమిషనర్ వంశీ రాజా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పుస్తక విద్యతో పాటు జీవన నైపుణ్యాలు అలవడే వేదిక స్కౌటింగ్ అన్నారు. ఈ క్యాంప్‌ను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్, జిల్లా హెడ్ క్వార్టర్స్ కమిషనర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ "స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంపులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, దేశభక్తిని పెంపొందిస్తాయిఅని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ రిసోర్స్ కమిషనర్ ఎం.ఎం.రెడ్డి, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ (స్కౌట్స్) జి.వెంకటేశ్వర్లు, జిల్లా ట్రైనింగ్ కమిషనర్ (గైడ్స్) సి.సావిత్రి, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ ఎన్.వాసుకి, జిల్లా కార్యదర్శి జి. విజయకుమార్, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**– శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్**



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, దేవస్థానం మా పరిపాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆదాయం నిర్ణయంగా పెరుగుతున్నదని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రాహు-కేతు పూజలకు సంబంధించిన కౌంటర్లు పూర్తిగా ఆలయ ప్రాంగణంలో, భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామని చెప్పారు. బయట నుంచి వచ్చే భక్తులు ఆలయంలో వచ్చిన తర్వాత అనవసరంగా తిరగకుండా ఉండేందుకు, భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ఏర్పాట్లు క్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇది కొత్త నిర్ణయం కాదని స్పష్టం చేశారు. అన్నదాన కార్యక్రమం సంప్రదాయాలకు భంగం కలగకుండా, ఒకే ప్రదేశంలో క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అరటి ఆకులు ఒకచోట, అన్నం మరోచోట, కూరలు వేరేచోట వడ్డిస్తున్నట్లు జరుగుతోందన్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. వెండి నాగపడగలు లావాదేవీలు అన్నీ పూర్తిగా నిబంధనలు ప్రకారమే జరుగుతున్నాయని, ప్రతి అంశం రికార్డుల్లో నమోదు చేసి, ఆదాయ-వ్యయాల వివరాలులి భద్రపరుస్తున్నామని తెలిపారు. అవసరమైతే ఎవరైనా పరిశీలించేందుకు దేవస్థానం సిద్ధంగా ఉందన్నారు. ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమం భక్తి భావంతో నిజాయితీగా పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆధారాలు లేకుండా చేసే వ్యాఖ్యలు ఆలయం ప్రతిష్టకు, శ్రీకాళహస్తి పట్టణ గౌరవానికి నష్టం కలిగించే అవకాశం ఉందని వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయానికి లభించిన బెస్ట్ ఆలయం ర్యాంక్ ఈ క్రమబద్ధమైన నిర్వహణకు వచ్చిన గుర్తింపేనని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన బాధ్యత మాజీ శాసనసభ్యులు ఉందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న ఈ సమయంలో, ఆలయ అభివృద్ధి, శ్రేయస్సే లక్ష్యంగా అందరూ సహకరించాలని, దైవిక కార్యక్రమలు విషయంలో రాజకీయ లేదా వ్యక్తిగత వ్యాఖ్యలను దూరంగా ఉంచితే మంచిదని చైర్మన్ సూచించారు. ఏవైనా సందేహాలు, సూచనలు లేదా ఆధారాలతో కూడిన అభిప్రాయాలు ఉంటే, వాటిపై చర్చించేందుకు దేవస్థానం సిద్ధంగా ఉందని తెలిపారు. నిరాధారమైన ఆరోపణలు మాని వాస్తవాలు పరిశీలించాలని హితవు పలికారు.

## ఉపాధి హామీ చట్టం మార్పు చేస్తే ఉద్యమాలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి హామీ కొత్త చట్టం రాష్ట్రానికి ఆర్థిక భారం కానుండగా, కార్పొరేట్లకు వరం కానుందని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మంగళవారం పని హక్కును కాపాడుకుందాం గోడ పత్రికలను ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన జీ రామ్ జీ కొత్త చట్టం ద్వారా ఎదురయ్యే ప్రతికూలతలను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇంటింటా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం, కుమార్, గురునాథం, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.






## యర్రావారి పాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. సరళ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. సరళ మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవ నివేదికను సమర్పించారు. విద్యార్థుల విద్యా పురోగతి, పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన విజయాలు, పాఠశాల అభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యాహ్నం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, గీతాలు, నాటికలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఎంఈవో వెంకట బాలసుబ్రమణ్యం, సతీష్ బాబు, మెడికల్ ఆఫీసర్ లీనా కుమారి, ఎస్ఎంసీ చైర్మన్ ఉదయ్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రఘునాథ్, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పాఠశాల కో-ఆప్టెడ్ మెంబర్ బాలకృష్ణమ నాయుడు, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎస్ఎంసీ వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతచెట్టు నుండి పాలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని శుభారం డిగ్రీ కళాశాల సమీపంలో ఓ చింత చెట్టు నుండి మంగళవారం పాలు కారాయి. ఆ వింతను చూడడానికి ప్రజలు క్యూ కట్టి పూజలు నిర్వహించారు. ఈ వింతను చూసిన కొందరు ప్రజలు వీర బ్రహ్మంగారి కాలజ్ఞానంలో చెప్పిన ప్రకారం జరుగుతున్నదని వాపోయారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి ఆరోగ్య వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా నందు బుధవారం ఉదయం 10 గంటలకు ఆటో, లారీ, స్కూల్ బస్సు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ఉచిత కంటి ఆరోగ్య వైద్య శిబిరము 37వ జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నట్లు ఎంవిఐ సుప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో అందరూ డ్రైవర్లు పాల్గొని వారి కంటి చూపును అలాగే ఆరోగ్యమును పరీక్షించుకోవాలని వారు కోరారు.



# తెప్పపై శ్రీ పార్థసారథిస్వామివారి కటాక్షం




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం సాయంత్రం శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామి వారు భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి తెప్పపై ఐదు చుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. అదేవిధంగా బుధవారం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు తెప్పలపై భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈఓ నారాయణ చౌదరి, సూపరిండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో "జెన్-జి" ఉద్యమంలా నారా లోకేష్ యువగళం



**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్రంలో అ సాంఘిక శక్తులు విజృంభించిన వేళ యువ నాయకుడు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం "జెన్-జి" ఉద్యమంలా సాగిందని నాయకులు వక్కాణించారు. మంగళవారం ఉదయం గూడూరులో యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడేళ్లు పూర్తైన సందర్భంగా ఘనంగా సంబరాలు చేసుకున్నారు. 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి పట్టణంలోకి పాదయాత్రగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా కేరళలో ఉన్న ఎంఎల్ఏ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నేతలు యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మున్సిపాలిటీలు మండలాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. పలు ప్రపంచ దేశాల్లో పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా నేడు పురుడు పోసుకుంటున్న జెన్-జి ఉద్యమం మూడు సంవతసరాల క్రితమే యువ నాయకుడు లోకేశ్ చైతన్య పరిచాడన్నారు. రాష్ట్రంలో నిర్ధాణంలో ఉన్న యువతను యువగళంతో చైతన్యం తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్ర ప్రధాన పాత్ర అని తెలిపారు. నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసం నాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఈ సందర్భగంఆ మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ యువగళం పాదయాత్ర యువతలో చైతన్యం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక పాదయాత్ర అని కొనియాడారు. ఆశయం, అభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలిచి రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది వేసిన పాదయాత్రకు అన్ని వర్గాలు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో దేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, మస్తాన్‌నాయుడు, నరసింహులు, అబ్దుల్? రహీమ్, చిల్లకూరు పట్టాభిరెడ్డి, దువ్వూరు రాశేఖర్‌రెడ్డి(చిల్లకూరు), సతీష్‌రెడ్డి, యశ్వంత్, యానకిరామిరెడ్డి, కుమార్‌యాదవ్, చిరంజీవి, జలీల్ అహ్మద్(కోట), కిషోర్‌నాయుడు(చిట్టమూరు), విజయ్‌శేఖర్‌రెడ్డి(వాకాడు), పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.

# చిల్లకూరు పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్‌పి

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపిన తర్వాత మొదటి సారి గూడూరు డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం చిల్లకూరు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్‌పి అజిత వేజండ్ల తీర ప్రాంతంలో గస్తీ పెంచడంతోపాటు శాంతి భధ్రతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అయితే కొద్ది కాలంగా గూడూరు డివిజన్‌లో నిద్రాణంలో ఉన్న పోలీసుల్లో చలనం తీసుకు వచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఎస్‌పి పర్యటన సాగినట్లు తెలుస్తోంది. గూడూరు నియోజకవర్గంలో రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు విచ్చల విడిగా సాగుతున్నా వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రౌడీషీటర్ల ప్రాభల్యంతో పోలీసు అధికారులు సామాన్యలును వేధించారన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం ఇక్కడ పోలీసులు పోలీసు వ్యవహారాల కన్నా ఇతర పనుల్లో తలమునకలు కావడం వల్లే నేరాలు అధికంగా జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. గూడూరు పట్టణంలో రెండు రోజుల క్రితం మూడు ఇళ్లలో దొంగలు పడి దోచుకెళ్లినా నిఘా ...గస్తీ ఏ విదంగా ఉందో తెలుస్తుంది. గూడూరు పట్టణంతోపాటు మూడు మండలాలు నెల్లూరు జిల్లాలో కలవడం వల్లైనా పోలీసు వ్యవస్థలో మార్పు వస్తుందని నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఎస్‌పి పర్యటన సందర్భంగా డిఎస్‌పి గీతాకుమారి, సిఐ కిషోర్‌బాబు, ఎస్ఐ సురేష్‌బాబు సిబ్బంది ఉన్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్‌కో-ఆర్డినేటర్‌గా కోట



**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్.కోట సునీల్‌కుమార్ నియమితులైనారు. మంగళవారం రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు రాష్ట్ర చైర్మన్ దాసరి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు పట్టణానికి చెందిన కోట సునీల్ కుమార్ స్వామి నిరంతరం ప్రజలకు చేయడమే కాకుండా న్యాయవాదిగా, ఆడిటర్ గా, జర్నలిస్ట్ గా,కోట అసోసియేషన్ చైర్మన్ గా, శ్రీ విజయ దుర్గ దేవి ఉప పీఠం అధిపతిగా రాణిస్తున్నారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంస్కృతి ప్రముఖ్?గా రానిస్తున్నారు. తన సేవలు గుర్తించి హిందూ ధర్మ పరిరక్షణ కొరకు,హిందూ మత ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను కాపాడుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహిందూ ధర్మ పరిరక్షణట్రస్టు కో-ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర చైర్మన్ దాసరి శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏప్రిల్ 23 వరకు ఎల్.ఆర్.ఎస్. గడువు పొడిగింపు

## - కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** అనధికారిక లే ఔట్ల క్రమబద్ధీకరణ కొరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు దాఖలు గడువు ఏప్రిల్ 23 వరకు పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అనధికారిక లేఔట్ల లోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఏప్రిల్ 23 వరకు మూడు నెలల పాటు ప్రభుత్వం అవకాశం కల్పించారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మూడు నెలల అనంతరం అనధికారిక లేఔట్లలో గల ప్లాట్ల యందు భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబోమని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో రెండు కీలక అంశాలపై ఆర్.కె. రోజా సమావేశం

**– చారిత్రక కొండచుట్టు మండపం సంరక్షణతో పాటు రోడ్డు సమస్యలపై ఎన్ హెచ్ ఏ ఐకి ఆర్.కె. రోజా స్పష్టం**

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన రెండు కీలక ప్రజా సమస్యలపై మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యురాలు ఆర్.కె. రోజా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ మిస్టర్ రవీంద్రరావు తో సమావేశమై ప్రతి అంశాన్ని సవివరంగా చర్చించారు. మొదటి అంశంగా, చిత్తూరు జిల్లా నగరి పట్టణ పరిధిలో ఉన్న సుమారు 600 ఏళ్ల చరిత్ర కలిగిన చారిత్రక 'కొండచుట్టు మండపంను ఎన్ హెచ్ 716 రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేయాలని భావించడం పట్ల ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మండపం సాల్వ రాజ్య కాలానికి చెందినదిగా, కార్వేటినగరం సంస్థానాధీశులు, నగరి పాలెగార్ల కాలం నుండి పవిత్రంగా పూజలందుకుంటూ వస్తోందని తెలిపారు. ఈ కట్టడాన్ని కూల్చివేయడంపై భక్తులు హైకోర్టును ఆశ్రయించగా, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈనెల 20బ తేదీ కూల్చివేతపై స్టే ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కావున, హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తక్షణమే



కూల్చివేత పనులను నిలిపివేసి, ఈ చారిత్రక వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా హైవే డిజైన్‌లో అవసరమైన సాంకేతిక మార్పులు చేయాలని ఎన్ హెచ్ ఏ ఐ ధికారులను కోరారు. రెండవ అంశంగాలి, నగరి నియోజకవర్గ పరిధిలోని ఎన్ హెచ్ -716 పై కె.ఎం. అగ్రహారం వద్ద యు-టర్న్ మరియు రోడ్డు క్రాసింగ్ ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి ఆర్.కె. రోజా విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మీపురం, కె.ఎం. అగ్రహారం, తిమ్మాపురం, ఒంటిమిట్ట గ్రామాల ప్రజలు పుత్తూరు పట్టణానికి వెళ్లి రావాలంటే ప్రస్తుతం సరైన యు-టర్న్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రోగులు, విద్యార్థులు, రైతులు అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువ దూరం తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కె.ఎం. అగ్రహారం సమీపంలో డివైడర్ తొలగించి తక్షణమే యు-టర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రెండు అంశాలపై ప్రాజెక్ట్ డైరెక్టర్ గారితో ప్రతి విషయాన్ని విస్తృతంగా చర్చించిన మాజీ మంత్రి ఆర్.కె. రోజా , నగరి నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు సహకరించాలని పిడి ని కోరారు. ఈ సందర్భంగా నగరి మున్సిపల్ చైర్మన్ నీలమేఘము , కౌన్సిలర్లు ఇంద్రయ్య , గోపాల్ రెడ్డి గ కొండచుట్టు మండపం చైర్మన్ , వైస్ ఎంపీపీ కన్నప్ప , వైఎస్ఆర్‌సీపీ స్టేట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రవీంద్ర పాల్గొన్నారు.



## అమ్మ చెరువు భూకబ్జాదారులపై ల్యాండ్ గాబ్లింగ్ కేసులు నమోదు చేయాలి

**– తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వి నాగరాజు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అమ్మ చెరువు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వ్యక్తులు పట్ల శ్రీకాళహస్తి మండలం రెవెన్యూ అధికారులకు మమకారం చూపిస్తున్నారని, కబ్జాదారులపై ల్యాండ్ గాబ్లింగ్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణితో కలిసి మంగళవారం శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా, సర్వే నెం. 9, 10, 11లో ఉన్న ఆరెకరాలు ప్రభుత్వ భూమిని వెంకటగిరికి చెందిన బలసా రమేష్ అనే భూస్వామి ఆక్రమించి దర్జాగా పంటలు పండిస్తున్నాడని చెప్పారు. చెరువు భూమిని సైతం సదరు వ్యక్తి ఆక్రమించుకొన్నాడని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఐదు రోజుల కిందట రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు అతీగతీలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే కబ్జాదారు నుంచి రెవెన్యూ అధికారులకు ముడుపులు అందుతున్నాయన్న అనుమానాలున్నాయని ఆరోపించారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకుంటే ప్రత్యక్ష భూ పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమాలు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: జిల్లాలో పేద, మధ్యతరగతి గ్రామీణ లకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో లాగానే యధాతధంగా కొనసాగించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి తెలిపారు. సందర్భంగా ఆయన శ్రీకాళహస్తి మండలం వేడం పంచాయతీలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలపై మాట్లాడడం జరిగింది. 2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అధికారం చేపట్టనుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చే విధంగా చూస్తున్నారన్నారు చివరగా ఇప్పుడు మహాత్మా గాంధీ పేరును మార్పు చేసి గాంధీని చంపిన గాడ్సే వారసులను కాషాయ శక్తులను సంతృప్తి పరచడానికే ఈ పథకాన్ని మార్పులు చేయడం జరుగుతుందన్నారు ఈ మార్పులు వలన పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి జి రామ్ జి పేరును మార్పు చేసి మహాత్మా గాంధీ పేరును పొందుపరచాలన్నారు లేని పక్షంలో ఉద్యమాలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ప్రజానాట్యమండలీ జిల్లా అధ్యక్షులు చారులత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

**పలమనేరు మేజర్ న్యూస్:** నేడు దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు అధికారులు ఐక్యంగా సమ్మె చేస్తున్నారు. కాబట్టి మీ కోరికలు నెరవేరుతాయి అని సిపిఎం భావిస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఎల్ఐసి జిఐసి ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారానికి ఐదు రోజులు పని ఎప్పటినుంచో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటివరకు అమలు చేయక పోవడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికే బ్యాంకింగ్ వ్యాపారం ఆన్లైన్కు మారి పరివర్తన చెందుతున్న వ్యాపారం గంటలు పెరుగుతున్నాయి. పని భారం పెరుగుతుంది.సిబ్బంది తగ్గిపోతున్నారు. కాంట్రాక్టీకరణ జరుగుతుంది. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతున్నది. అయినప్పటికీ పని జీవితం మధ్య ఉండాల్సిన సమతుల్యత బ్యాంకు ఉద్యోగులకు నిరాకరించబడుతుంది. బ్యాంకు ఉద్యోగుల భౌతిక మానసిక ఆరోగ్యాల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరిస్తుంది.ఇదే సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకులను మరింతగా విలీనం చేసి వాటిని ప్రైవేటీకరించేందుకు మాత్రం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నది. కార్మికులకు ఉన్న చట్టాపరమైన హక్కులను కార్మిక వ్యతిరేక మార్పులు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఉద్యోగ సంఘాలు ఫెడరేషన్లు ఫిబ్రవరి 12న చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు అధికారులు ఐక్యవేదిక కూడా పాల్గొనాలని కోరుతున్నాం ఈ సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతును ప్రకటించడమే కాకుండా అందులో పాల్గొని సమ్మె విజయవంతానికి కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల ఉద్యోగులు రైతులు వ్యవసాయ కూలీలు నష్టపోయే విధానాలను గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి గ్రామీణ పేదల వలసలను ప్రోత్సహిస్తున్నది. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరించి విద్యుత్ బిల్లులను



పెంచింది ఆహార భద్రతకు నష్టం చేసే విత్తన బిల్లును అను విద్యుత్ రంగంలో ప్రైవేటు పెట్టబడులను అనుమతించి ప్రజలకు ప్రమాదం తీసుకొచ్చే బిల్లులను కూడా కార్మికుల రైతులు ఇతర శ్రామికులు వ్యతిరేకిస్తున్నారు ఇలాంటి తరుణంలో ఫిబ్రవరి 12 జరుగు సార్వత్రిక సమ్మెలో మీరు పాల్గొని ఉద్యమాన్ని జయప్రదం చేయమని బ్యాంకు ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నాం రాబోవు కాలంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ఉద్యోగ వ్యతిరేక చర్యలకు నిరసనగా ఐక్య ఉద్యమాలను బలోపేతం చేసి జయప్రదం చేయడానికి యావత్ కార్మిక వర్గం కలిసికట్టుగా ముందుకు సాగాలని సిపిఎం కార్మిక వర్గాన్ని కోరుతున్నది. ఈ సమ్మెతో ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగులతో గతంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని లేని పక్షంలో బ్యాంకు ఉద్యోగులు చేసే పోరాటాలకు సిపిఎం ప్రజానీకాన్ని సమీకరించి మీకు అండగా ఉంటుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హంగేరి ఓబుల్ రాజు సిఐటియు నాయకులు గుప్తా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ నాయకులు మురళి మోహన్ ,ఏ ఎల్ ఎస్ నాగరాజు లోకల్ సెక్రెటరీ మోహన్ బాబు, ఖరీముల్లా, కిషోర్, భాను రాజశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు గ్రహీత కు ఆత్మీయ సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారి అరగొండ కోదండరామిరెడ్డికి వెదురుకుప్పం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సిబ్బంది ఆత్మీయ సన్మానం చేశారు. వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారి కోదండరామిరెడ్డి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. దీనిని పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అవార్డు గ్రహీత కు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పొట్టంబేడు ఎంపిడీవో సురేంద్రనాథ్ కు ఘన సన్మానం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఎంపీడీవో సురేంద్రనాద్ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం వేడుకలల్లో కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. తొట్టంబేడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముని రాజ నాయుడు ఆధ్వర్యంలో దుశ్యాలవ కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. అవార్డు అందుకోవడం తోపాటు మీ బాధ్యత కూడా పెరిగిందని ఎంపీడీవో ని కొనియాడారు. సందర్భంగా ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండలం మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఎంపీడీవోని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్, కమలాకర్ నాయుడు, విజయ్, తొట్టంబేడు సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చిలుకూరు మనీ, చందు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

